# సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 155 మంది పేదలకు దుప్పట్లు వితరణ





**తిరుపతి,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో 1173 వ కార్యక్రమం" 155వ గాంధీ జయంతి కార్యక్రమం" స్థానిక రుయా ఆసుపత్రి నందు ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా రుయా ఆసుపత్రిలోని పేద రోగులకు మరియు అలిపిరి పరిసరాలలో అనాధాల కు 155 దుప్పట్లను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సిటీ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్ మరియు షణ్ముగం యాదవ్ లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని 1997లో తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన ఈ గాంధీ విగ్రహం వద్ద ప్రతి గాంధీ జయంతి, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం నాడు క్రమం తప్పకుండా చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ రోజుకూడా 155 దుప్పట్లు పేదలకు అందచేస్తున్నామని, ప్రపంచంలో నేడు ఏర్పడిన యుద్ధ భయాన్ని, అనిశ్చితిని, అశాంతిని ప్రతి దేశము, ప్రతి పౌరుడు గాంధీజీ చూపిన శాంతి, సత్యాగ్రహం మార్గంలో నడిచి ప్రపంచ శాంతికి దోహదపడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్ ఉపాధ్యక్షులు ప్రో. స్టాన్లీ జయకుమార్, డా. కరుణానిధి, వేణు, తదితరులు పాల్గొన్నారు

# వృక్షాలకు రక్షణ కరవు..!

- జి.కొండూరు పంచాయితీ స్థలంలోని వేపచెట్టు ను విచక్షణ రహితంగా నరికిన వైనం
- చోద్యం చూస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బంది
- వాల్టా యాక్ట్ ను తుంగలో తొక్కుతున్న కలప అక్రమార్కులు
- నరికిన, నరికించిన వారిపై కూడా కేసు లు పెడతాం -సెక్రటరీ బసవలింగేశ్వరరావు





**జి.కొండూరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** 'వృక్షో రక్షతి రక్షితః' అని అన్నారు. అయితే కొంత మంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వృక్షాలను అడ్డగోలుగా నరికివేయడమే కాకుండా ఆ కలపను కోత మిషన్ల కు, ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసుకుంటూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. జి.కొండూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం కమ్యూనిటీ హాలు ఎదురుగా, తహశీల్దార్ కార్యాల యం పక్కన గ్రామ పంచాయితీ స్థలంలో ఏళ్ల తరబడి పెరుగుతున్న వేప చెట్టును ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు విచక్షణ రహితంగా నరికి వేశారు. వేప చెట్టు నరుకుతున్నారని తెలిసి కూడా పంచాయితీ సిబ్బంది పట్టీపట్టనట్లుగా వ్యవహరించడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామంలో సుమారు 20 ఏళ్ల నాటి వేప వృక్షాన్ని ఈ నెల 3వ తేదీ గురువారం ఉదయం కొందరు కోత మిషన్ తో నరికివేయడాన్ని చూసి గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రహదారి పక్కన నీడనిచ్చే వేప చెట్టు ను నరకల్సిన అవసరం ఏమొచ్చిందని గ్రామస్తులు వాపోతున్నారు. ఒకవేళ కరెంట్ తీగలకు అడ్డువస్తే అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగిస్తే సరిపోతుందని ఇలా చెట్టు ను మోడు చేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు. వేపచెట్టు నరికిన, నరికించిన వారిపై కేసులు పెడతాం :ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ను వివరణ కోరగా పంచాయతీ స్థలంలో ఉన్న వేపచెట్టు ను అనుమతులు లేకుండా ఎవరైతే నరికారో నరికిన, నరికించిన వారిపై కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయను న్నట్లు తెలిపారు.

# సత్కళావాహినిలో నగర ప్రముఖులకు జాతీయ పురస్కారాలు అందించిన డా.మానికిరెడ్డి



**కాకినాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** కాకినాడ సత్కళావాహిని వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమాచార్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పురస్కరి ంచు కొని సత్కళా వాహిని,డా. మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో డా. మానికి రెడ్డి సత్యనారాయణ పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరించారు. సప్త కళా భాస్య శ్రీ కూచి భాస్కరరావు ను జవహర్ లాల్ నెహ్రూ జాతీయ పురస్కారం, ప్రముఖ సంఘం సేవకురాలు నూకల భానుమతి (కాకినాడ ఇందిరా) ఇందిరా ప్రియదర్శిని జాతీయ పురస్కారం,పిజె. గాంధీ గుప్తా మహాత్మా గాంధీ పురస్కారాలను అశేష జనావాహిని సమక్షంలో ఈ పురస్కారాలను అందజేసి పూల మాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్కళావాహిని వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమాచార్యులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాకినాడ నగరంలో సంగీత ప్రియులకు సంగీతం,భరత నాట్యం, కూచిపూడి వంటి నృత్య కళలు నేర్పించడం జరుగుతుంది అని అన్నారు. అనేక మంది ప్రసిద్ధి చెందిన కళాకారులను తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. అవార్డు గ్రహీత భానుమతి మాట్లాడుతూ వివిధ రంగాల్లో కాకినాడలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక,సేవా రంగాల్లో అనేక కార్యక్రమాలు నిర్వర్తిచానని ఆమె అన్నారు. కూచిమంచి భాస్కరరామారావు మాట్లాడుతూ సుమారు రెండు దశాబ్దాలుగా ఎందరో విద్యార్థినీ ,విద్యార్థులకు నృత్య కళల నేర్పుతున్నానని తెలిపారు. అనంతరం డా. మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ప్రముఖులను తమ ఫౌండేషన్ ద్వారా సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడగర్ల రాజేష్, అడగర్ల లీలా కుమారి,పులగల రాజు, కాత్యాయని,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలి : తలాటం హరీష్

- సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్ అందజేత



**కాకినాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** విద్యార్థులందరూ భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు కష్టపడుతున్న విద్యార్థులకు సాన సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్ ను తలాటం హరీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉద్యోగ పోటీ పరీక్షల్లో రాణించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు జిల్లా గ్రంథాలయంలో వైఫై సమస్య ఉందని, అలానే పోటీ పరీక్షలకు మరిన్ని పుస్తకాలు కావాలని హరీష్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన హరీష్ మంచి అధికారులుగా ఉన్నత స్థితికి వెళ్లేందుకు తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని,సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, కాకినాడ జిల్లా గ్రంథాలయం సెక్రటరీ ప్రసాద్,చార్లీ,మణికంఠ, సానా సతీష్ బాబు ఫౌండేషన్ సభ్యులు ఇంగ్లీష్ అధ్యాపకులు గంగాధర్,సానా సతీష్ బాబు ఫౌండేషన్ సభ్యులు,జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఈ లో ఆటోమేషన్ పై అవగాహనా సదస్సు





**మైలవరం,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులకు డిజిటల్ టెక్నాలజీస్ ఫర్ ఇండస్ట్రీ 4.0/5.0 ఆటోమేషన్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.కె.మురళి కృష్ణ , మెక్ట్రానిక్స్ విభాగాధిపతి, MSME టెక్నాలజీస్ సెంటర్, విశాఖపట్నం వారు రిసోర్స్ పర్సన్ గా విచ్చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇండస్ట్రియల్ టెక్నాలజీస్, నూతన విధానాలు అనే అంశంపైన అవగాహన కలిపించారు. విద్యార్థిని, విద్యార్థులకు MSME టెక్నాలజీస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నైపుణ్యతను పెంపొందిం చడానికి వివిధ రకాల నూతన కార్యక్రమాలైన రోబోటిక్స్, అడ్వాన్స్ రోబోటిక్ కంట్రోల్ మరియు అడ్వాన్స్ డేటా సైన్స్ క్లస్టర్ , ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నామని, వివిధ సర్టిఫికేషన్ కోర్స్ లు కూడా అందుబాటులో ఉన్నాయని, గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ వినని కొత్త జాబ్ రోల్స్ అందుబాటులోకి వచ్చాయన్నారు. ఉద్యోగం సాధించాలం టే చదువుతోపాటు అదనపు నైపుణ్యా లు ముఖ్యమని,అటు ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు దాన్ని కాపాడుకోవడానికి ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను పెంచుకోవాల్సిందేనని పైగా ఇప్పుడు ఫ్రీలాన్స్ సర్వీసెస్ అంటూ తక్కువ వ్యవధి, వేతనాలతో సేవలందించేవారి సంఖ్య పెరుగుతోందని తెలిపారు. కాలేజీ రోజుల నుంచే రేపటి సవాళ్లను ఎదుర్కొనడానికి సిద్ధం కావాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ,డీన్ ఇండస్ట్రీ రిలేషన్స్ డా.వి.సూర్యనారాయణ, డీన్ ఆర్ అండ్ డి డా.ఎస్.పిచ్చి రెడ్డి, ఆర్ అండ్ డి కోఆర్డినేటర్ డా.టి.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఇంక్యుబేషన్ సెంటర్ కో ఆర్డినేటర్ డా.ఎ.నరేంద్రబాబు, IIIC కో ఆర్డినేటర్ డా.బి.రాంబాబు కోఆర్డినేటర్లు గా వ్యవహరించారు.

# ఘనంగా మొదటిరోజు బతుకమ్మ పండుగ సంబరాలు

- నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్





**హైదరాబాద్,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా సంఘం అధ్యక్షురాలు రజిత రెడ్డి సారథ్యంలో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యం తో కలిసిమెలిసి ఆనందంగా జీవించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా మహిళా సోదరిమణులు బంధుమిత్రులతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటారనీ, అందరికీ దేవి నవరాత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మను కాలనీలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో మమేకమై ఉంటుందని అన్నారు. ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి చిహ్నం అని అన్నారు. కాలనీలోని ఆడపడుచులందరూ సాంప్రదాయ బద్ధంగా కూడి ఆటల పాటలతో ఎంగిలిపూల బతుకమ్మను ఐక్యమత్యంతో ఘనంగా నిర్వహించడం చూడడానికి కన్నుల పండుగ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జయా రెడ్డి, రాధా రాణి రెడ్డి, పుష్పారెడ్డి, అనురాధ యాదవ్, సంధ్యా యాదవ్, అశ్విని, అనిత, సత్తెమ్మ, కవిత, పూర్ణ నాయక్, మమతారెడ్డి, గంగమ్మ, శ్యామల, దివ్య, రాధిక, నీలమ్మ, యమ–ునమ్మ, లక్ష్మి, పద్మమ్మ, కలమ్మ, బుజ్జమ్మ, సుధారాణి, వనిత, సుజాత, లతా రాణి, లావణ్య, సుజాత, సుధారాణి, కృష్ణవేణి, శంకరమ్మ, సుగుణ, సువర్ణ, జగమ్మ, కమలమ్మ, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, లాల్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, భేరి చంద్రశేఖర్ యాదవ్, లవణాచారి, భేరి సాయి కిరణ్ యాదవ్, అశోక్, సాయిచంద్ పైల్వాన్, వినయ్ గాంధీ, అనిల్ , చిన్న, రాఘవేందర్, మహేష్, కృష్ణ, కుమార్, కిరణ్, మరియు అసోసియేషన్ సభ్యులు కాలనీ పెద్దలు మహిళా సంఘాలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

# ఇంద్రపాలెంలో ఘనంగా శ్రీకనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభం..



**కాకినాడ రూరల్,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఇంద్రపాలెం రజక పేట లాకులు వద్ద వెలిసిన శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి దసరా మహోత్సవముల లో భాగంగా అంగరంగ వైభవంగా అమ్మవారిని పుర వీధుల్లో ఊరేగింపు గా నిర్వహించినారు. ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించబడుననీ, ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు లలితా పారాయణ నీరాజన మంత్రపుష్పములు ప్రసాద వితరణ జరుగునని, ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని, 20 అక్టోబరు ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి భారీ ఎత్తున అమ్మవారి జాతర మహోత్సవం జరిగినని మరియు ఆలయ ప్రాంగణంలో సాయంత్రం ఆరు గంటలకి భారీ ఎత్తున బాణాసంచా కార్యక్రమం నిర్వహించబడునని భక్తులందరూ ఈ కార్యక్రమానికి జయప్రదం చేయాలని అమ్మవారి కృపకు పాత్రులు అవుతారని ఇంద్రపాలెం లాకులు వద్ద ఘనంగా శ్రీ కనకదుర్గ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి దసరా మహోత్సవములు అక్టోబర్ 3 నుండి అక్టోబర్ 12 వరకు జరిగే అన్ని కార్యక్రమంలోని పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లలితా సురేష్, కె పెద్ద వీరబాబు ప్రెసిడెంట్, కె చిన్న వీరబాబు, శిల అర్జున్ రావు సెక్రటరీ, శిల సుబ్రహ్మణ్యం ,ఎం. శ్రీనివాస్ ఆలయ కమిటీ మరియు దుర్గ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సనాతన ధర్మాన్ని ఎవరూ కూడా అపవిత్రం చేయలేరు - బూరగడ్డ వేదవ్యాస్



**కృత్తివెన్ను,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** హిందూ సనాతన ధర్మం ప్రపంచంలోనే శక్తివంతమైనదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. టీటీడీ లడ్డు విషయంలో గత ప్రభుత్వం చేసిన నిర్వాకానికి నిరసనగా ప్రాయశ్చిత దీక్ష చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మద్దతుగా పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం మాట్లం గ్రామంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు గురువారం నాడు పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు వేదవ్యాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారి ఆలయ మెట్లు శుభ్రం చేశారు. పవన్ కళ్యాణ్ దీక్షకు ఆయన మద్దతు పలుకుతూ గత ప్రభుత్వ నిర్వాకాన్ని ఎండగట్టారు. అపవిత్రమైన టిటిడి ప్రక్షాళనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని వ్యాస్ అన్నారు. హిందూ సనాతన ధర్మాన్ని ప్రపంచంలో ఏ శక్తి కూడా అపవిత్రం చేయలేరని చెప్పారు. ఈ కార్యక్రమంలోటీడీపీ రాష్ట్ర కార్యదర్శి బూరగడ్డ కిషన్ తేజ జనసేన నియోజకవర్గం సమన్వయ కర్త పంచకర్ల సురేష్ కూటమి నాయకులు సుజ్ఞానం సతీష్ జల్లా బాలచంద్ర రావు బొడ్డు వీరలంకయ్య పుప్పాల నరసింహ పంచకర్ల శ్రీనివాస్ ఇల్లూరి నాగబాబు కూనపపరెడ్డి రంగయ్య నాయుడు జంపన కోటయ్య మణికంఠ ప్రభాస్ రాజు

# కంకటావలో గ్రామసభ



**పెడన,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** గ్రామసభల ద్వారా ప్రజా ప్రణాళికలు రూపొందించుకొని పంచాయితీలు అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందాలని కంకటావ గ్రామ సర్పంచ్ తెలిపారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించిన మేరకు కంకటావ గ్రామంలో ప్రజా దర్బార్ ప్రత్యేక గ్రామసభ ప్రజా ప్రణాళిక కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశించిన 29 అంశాలలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించడం జరుగుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో కంకటావ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మండల పరిషత్ అధికారులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంకటావ గ్రామ సర్పంచ్ మద్దాల వీర వెంకట మోహన్ రావు, ఉప సర్పంచ్ వీరమల్లు లక్ష్మి కుమారి, ఇన్చార్జి ఎంపీడీవో రాజేశ్వరి, మార్కెట్ యార్డ్ ఏడి స్పెషల్ ఆఫీసర్ నిత్యనందం, ఎంపీటీసీ నేతల కుటుంబరావు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ పి సుజాత, కంకటావ గ్రామ సచివాలయ,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి ఉత్సవాల కమిటీ సభ్యునిగా తోట వేణు



**పెడన,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** టిడిపి నాయకుడు తోట వేణు కు విజయవాడ ఇంద్రకీలాద్రి 2024 దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కమిటీలో సభ్యుడిగా స్థానం దక్కింది. గూడూరు మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన వేణు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు వేణుకు ఈ అవకాశం దక్కింది. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయ కోసం ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారు. 53 మందితో ఏర్పాటైన కమిటీలో స్థానం దక్కటంతో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నడుము,మోకాళ్ళ నొప్పులకు ప్రత్యేక ఓపీ ప్రారంభం




**కాకినాడ,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, కాకినాడ ఎముకల వైద్య విభాగములో 24గంటలు ఆపరేషన్ థియేటర్ (ఒటి) ప్రారంభించి విజయవంతముగా నడుపుచు ఒక ఏడాది పూర్తి అయిన సందర్భముగా నడుము నొప్పి,మోకాళ్ళు నొప్పులు,పుట్టకతో వచ్చే పాదాల వంకరలుకు ప్రత్యేకమైన స్పెషలిటీ క్లీనిక్ లను గురువారం నుండి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్.డా.డిఎస్ విఎల్. నరసింహం సూచనలు మే–రకు ఒపీ క్లినిక్ ఆయా విభాగాలలో నిపుణులైన వైద్యులుచే పరీక్షంచి వైద్యం చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి డా.విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్, మత్తు విభాగ అధిపతి ఎముకల విభాగ అధిపతి డా.ఎంపిఆర్.విఠల్ డా.పార్ధసారధి డా.జిఎస్.ముఖర్జీ, డా.విద్య, డా.ప్రసన్న, డా.ఎం.రామ్ కిషోర్,డా.కీర్తన, డా.నిరూప, డా.సుధాకర్,ఆర్థోపెడిక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఈ అవకాశాన్ని సామాన్య ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్.ఎంపిఆర్.విఠల్ కోరారు.

# బాలా త్రిపురసుందరిగా మరిడమ్మ అమ్మవారు..



**పెద్దాపురం,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో దశమి శరన్నవరాత్రులు సందర్భముగా ఈరోజు బాల త్రిపురసుందరిగా ఆలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చిరి. కాగా గురువారం ఉదయం 8:00 గం.లకు గణపతి పూజ,పుణ్యహావాచము, దీక్షాదారణ,తదుపరి అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమపూజ జరిగినదని సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారిణి విజయలక్ష్మి తెలిపారు.

# దేవాలయాల పవిత్రతను కాపాడుకోవడం మనందరి బాధ్యత



**కోదూరు,అక్టోబరు 3 (వార్తాప్రభ) :** దేవాలయాల పవిత్రతను హిందూ సాంప్రదాయాలను కాపాడుకోవటం మన అందరి బాధ్యతని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు బుధవారం రాత్రి కోదూరు మండల జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన మురళీ కోలాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మురళి కోలాటం లో పాల్గొన్న చిన్నారుల ను అభినందించారు. స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.




సీనియర్ జర్నలిస్ట్,మానవత కార్యదర్శి ఉల్లాకుల నీలకలటేశ్వర యాదవ్ కి రాజాం మున్సిపాలిటీ వారు సత్కరిస్తున్న చిత్రం

-రాజాం,అక్టోబరు 3 (వార్తాప్రభ) :

# వార్తా ప్రభ

## హైదరాబాద్

## గచ్చిబౌలి డివిజన్ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి సహకరించండి

### -ఎమ్మెల్యే గాంధీకి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 3 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కి సహకరించాలని,డివిజన్ లో నెలకొన్న పలు సమస్యాలను పరిష్కరించాలని,అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయాలని, డివిజన్ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డుల ను వేయాలని మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని ఎమ్మెల్యే గాంధీ ని వినతి పత్రం ద్వారా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరడం జరిగినది.దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,త్వరలోనే డివిజన్ లో పర్యటిస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి,కోశాధికారి దొర బాబు, సీనియర్ నాయకులు శేఖర్ , ప్రసాద్,సుమన్,ప్రకాశ్,రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ కి ధన్యవాదాలు - వినోద్ రావు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 3 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదినాగూడ విలేజ్ లో రూ. 45 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా సీసీ రోడ్డు వేసిన శుభ సందర్భంగా సీనియర్ నాయకులు వినోద్ రావు ఆధ్వర్యంలో కాలనీ వాసులు పిఏసి చైర్మన్,ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది.ఈ సందర్భంగా మధినాగూడా విలేజ్ వాసులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల మా సమస్య ను తీర్చి రోడ్డు సదుపాయం కల్పించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని,ఎంతో ప్రత్యేక శ్రద్ధ పెట్టి,మా కాలనీ అభివృద్ధికి సహకరించి,రోడ్డు సదుపాయం కల్పించడం మౌలిక వసతులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ను పిఏసి చైర్మన్ గాంధీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ అభివృద్ధి కి నా శాయశక్తులా కృషి చేస్తానని,హఫీజ్ పేట్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,మధినాగూడా విలేజ్ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని,దశల వారిగా పనులు పూర్తి చేస్తామని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని,త్వరలోనే సీసీ రోడ్డులను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామని,అన్ని కాలనీల లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,,ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, హఫీజ్ పేట్ డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో నే అగ్రగామి నియోజవర్గంగా నిలబెడుతామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వినోద్ రావు,యాదగిరి,వినోద్ గౌడ్, అలీ,అశోక్ గౌడ్,నకుల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన -మేయర్ శాంతి కోటేష్ గౌడ్, -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

**జవహర్ నగర్, అక్టోబర్,03:( వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, 21వ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ, మరియు బిజేఆర్ నగర్, ఫేస్ టు, కాలనీలలో స్థానిక కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మరియు డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, రూ. 8 లక్షల సాధారణ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు భూమా పాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల నగేష్, కె.రవి, ఒంటెద్దు వెంకటేష్, గడిపే సునీల్ కుమార్, సాంబయ్య, డివిజన్ పెద్దలు మహమ్మద్ ఉమర్, ఓబుల్ రెడ్డి, రూబేను, మాజీ వార్డ్ మెంబర్ వాహెబ్, దుర్గయ్య, రుక్మొద్దీన్, యాకూబ్, కాలనీవాసులు, మరియు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## డ్యూటీలో ప్రతిభ, పోటీతత్వం ఇంపార్టెంట్!!

■ ప్రతిభ వెలికితీతకై పోలీస్ డ్యూటీ మీట్ ■ విధి నిర్వహణలో కమిట్మెంట్, ట్రాన్స్పరెంట్ యాటిట్యూడ్ కలిగి ఉండాలి ■ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించాలి

■ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**డ్యూటీలో ప్రతిభ, పోటీతత్వం ఇంపార్టెంట్ అని అన్నారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెలిపాడ్ గ్రౌండ్, కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన పోలీసు డ్యూటీ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి హాజరై పోలీసు సెల్యూట్ స్వీకరించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు సిపి. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, లిఫ్టింగ్, ప్యాకింగ్ విభాగంలో, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, పోలీస్ జాగిలాల



విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... కాళేశ్వరం జోన్ పరిధిలో ప్రతిభ వెలికితీతకై పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో సైతం విజేతలుగా నిలిచి మెడల్స్ సాధించి రామగుండం పోలీస్ కమిషనరేట్ కీర్తి పతాకాన్ని ఉన్నత స్థాయిలో ఎగరవేయాలి అని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఏసిపి రమేష్, సిసిఎస్ ఏసిపి వెంకటస్వామి, ములుగు ఏసిపి రాములు , ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ , ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, సంపత్ మల్లేశం, శ్రీనివాస్, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి!!

■ సింగరేణి సిఎస్ఆర్ నిధులతో రిసోర్సెస్ డెవలప్మెంట్ ■ నగర సుందరీకరణలో భాగంగా రోడ్లు వెడల్పులు ■ ప్రజా సౌకర్యార్థం కమర్షియల్ కాంప్లెక్సులు, సిసి రోడ్ల నిర్మాణం

■ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టినట్లు వివరాలను తెలిపారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు బుధవారం సింగరేణి ఆర్జీవన్ ఏరియా పరిధిలో కంపెనీ సి.ఎస్.ఆర్. నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నాలుగు కోట్ల రూపాయలతో మేడిపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు, మల్కాపూర్



గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఠాకూర్ మాట్లాడుతూ.... సింగరేణి సి.ఎస్.ఆర్. నిధులతో రిసోర్సెస్ డెవలప్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా రోడ్ల వెడల్పులు, ప్రజా సౌకర్యార్థం కమర్షియల్ కాంప్లెక్సులు, సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అతి త్వరలోనే సింగరేణి సంస్థ ద్వారా 500 మెగావాట్ల సామర్థ్యం కలిగినటువంటి హైడ్రో పవర్ ప్లాంట్, సోలార్ ప్లాంట్ మేడిపల్లి ఓపెన్ కాస్టులో ఏర్పాటు చేయబోతున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఇతర సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## 12-62 రకం వరి పొలాలను పరిశీలించిన ఏవో నర్మదా



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 3 , ( వార్త ప్రభ ప్రతినిధి ):** మండలంలోని సుజాతనగర్ గ్రామపంచాయతీలో గల ఎం టి యు 12-62 వరి రకం వేసిన రైతుల వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి ఏవో నర్మదా రైతులతో కలిసి పరిశీలించారుఇటీవల కొంతమంది రైతులు ఎం టి యు 12 -62 రకం వరి విత్తనాలు నాటిన పంట పొలాలు 160 రోజులకు రావలసిన పంట దశ 100 రోజులకే కంకి ఈనడం జరిగింది గమనించిన రైతులు ఆందోళనకు గురై వ్యవసాయ అధికారులకు సమాచారం అందించారువిషయం తెలుసుకున్న ఏవో నర్మదా రైతులతో కలిసి వరి పంట పొలాలను పరిశీలించి శాస్త్రవేత్తలకు కంపెనీలకు సమాచారం అందించి పరిశీలించమని తెలియజేశారుసుజాతనగర్ మండలానికి సంబంధించిన పలు షాపులను తనిఖీ చేసి రికార్డులను స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారుఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శరత్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ప్లేట్ మీల్స్ ప్రారంభం

### కలెక్టర్ ఆలోచనకు ప్రతిరూపమే ఈ ప్లేట్ మిల్స్

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 3 , ( వార్త ప్రభ ప్రతినిధి ):** సుజాతనగర్ మండల కేంద్రంలో ఏపీజీవీబీ గ్రామీణ బ్యాంకు వద్ద ఇందిరా మహిళా శక్తి ఫుట్ కోర్ట్ గురువారం ప్లేట్ మీల్స్ కార్యక్రమం ఏపీజీవీబీ మేనేజర్ నరేష్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..మహిళల ఆర్థిక భరోసా కోసం ఏర్పాటు చేస్తున్నటువంటి ఇలాంటి కార్యక్రమాలు వారి కుటుంబానికి ఎంతో ఆర్థిక చేయూత కలిగిస్తాయని అన్నారు. అనంతరం మహిళా సంఘాల కమ్యూనిటీ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆలోచనకు ప్రతిరూపమే ఈ ప్లేట్ మిల్స్ కార్యక్రమం



అని డ్వాక్రా మహిళలకు ఇలాంటి ఆర్థిక చేయూతనందించే కార్యక్రమాలను పరిచయం చేయాలని తెలిపారన్నారు. దీనిలో భాగంగానే డ్వాక్రా సంఘం లో ఉన్నటువంటి మహిళలతో ఈరోజు మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్లేట్ మిల్స్ 30 రూపాయలు తో రుచిగా అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్లేట్ మీన్స్ లో జీరా రైస్, పుదీనా రైస్, లెమన్ రైస్, కార్డ్ రైస్, టమాటా రైస్ వంటి రకరకాల మీల్స్ ని తక్కువ ధరకే కస్టమర్లకు అందించడం జరుగుతుందన్నారు. బ్యాంకుకు వచ్చే కస్టమర్లకు ఇది ఎంతో అనువుగా ఉంటుందన్న సదుద్దేశంతో బ్యాంకు వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యాంకుకు వచ్చే కస్టమర్లే కాకుండా మండలంలోని అన్ని ప్రాంతాల ప్రజలు అది తక్కువ ధరకు లభించే ఈ ప్లేట్ మిల్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి , ఫుడ్ కోర్ట్ నిర్వాహకురాలు జయలక్ష్మి, వివోఏలు పద్మ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నకార్పొరేటర్ రోజా దేవి రంగారావు దంపతులు



**కూకట్ పల్లి, అక్టోబర్3(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని సుమిత్రానగర్ శ్రీ కనక దుర్గా అమ్మవారి దేవస్థానంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పాల్గొన్నారు. శ్రీ కనకదుర్గాదేవి శరన్నవ రాత్రోత్సవములలో భాగంలో నాగదేవత గుడి చైతన్య నగర్ నుండి పట్టు వస్త్రాలు తీసుకొని శ్రీ కనకదుర్గమ్మ మాతా కి పట్టు వస్త్రాలు సమర్పించి మొదటిరోజు పూజా కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మన్నె కృష్ణ, నరసయ్య,నరసింహ చారి, కె.ఎల్.ఎన్.రెడ్డి (వేణు) ,అనిల్ ,నవీన్, అరుణ్, ప్రవీణ్, రంజిత్, చారి, కిరణ్, వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణం లో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు గురువారం ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ కుటుంబ సమేతంగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా, నిరంకాటంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలను శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నదన్నారు అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు గౌడ్, కూన అశోక్ గౌడ్, నక్క ప్రకాష్, శాతూరు మహేష్,రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఉల్పి వెంకటేష్ కురుమ, పోతరాజు మహేందర్ కుమార్, ఠాకూర్ విజయేందర్ సింగ్,నక్క నాగరాజ్, సునీల్, ఫణి, నార్ల కంటి శ్యాం కురుమ,కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో కేటీఆర్ పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్,



**కాప్రా, కుషాయిగూడ, అక్టోబర్,03:(వార్తా ప్రభ)** బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పై కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ గురువారం ఫిర్యాదు చేశారు. మూసి ప్రక్షాళనకు రూ.1.50 లక్షల కోట్లు కేటాయించారని అందులో రూ.25 వేలకోట్లు ఢిల్లీ పెద్దలకు దోచి పెట్టేందుకే మూసీ ప్రక్షాళన చేశారని కేటీఆర్ ఇటీవల ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ అధిష్టానంపై ఆరోపణలు చేసిన కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

## మా ఝాన్సీ అమ్మ త్వరగా కోలుకోవాలి

■ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్

మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్



**తొర్రూర్ అక్టోబర్ 3(వార్తా ప్రభ)** తొర్రూరు పట్టణం కేంద్రంలోని కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం యాదృచ్ఛికంగా ప్రమాదానికి గురై, హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న స్థానిక పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అమ్మ త్వరగా కోలుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ అన్నారు. ఇలాంటి సంఘటనకు ఝాన్సీ రెడ్డి గురి కావడం బాధాకరమన్నారు. నిరంతరం ప్రజల కోసమే ఆలోచిస్తూ, తన విలాసవంతమైన జీవితాన్ని, వదులుకొని అమెరికా నుండి వచ్చి పాలకుర్తి ప్రజలకు సేవలందిస్తున్న, ఝాన్సీ రెడ్డి, త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాం అని వారు తెలిపారు. మా ఝాన్సీ అమ్మ కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చి, మళ్లీ తన సేవల్ని పునఃప్రారంభించాలని ఆకాంక్షిస్తున్న.

## జిల్లాలో డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డు సర్వే షురూ

**జగిత్యాల, అక్టోబర్3(వార్తాప్రభ):**::రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే లో భాగంగా జిల్లాలో మొదటి గ్రామంగా ఎంపిక చేయబడ్డ ఒడ్డెర కాలనిలో సర్వేలో అధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డులకు కుటుంబ వివరాలు పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం ఇండ్లలో పరిశీలిస్తూ కుటుంబం నిర్ధారణ వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా తప్పులు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎడిటోరియల్

## జగన్ మారాల్సింది.. మార్చాల్సింది.. ఏంటి..!

తాజా ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత.. వైసీపీ నుంచి పోయేవారే తప్ప.. ఆ పార్టీలోకి వచ్చే నాయకు లు అంటూ ఎవరూ కనిపించలేదు. పైగా కీలక కూసాల వంటి నాయకులు కదిలిపోయారు. బాలినేని, ఉదయభాను.. వంటి వారు పొరుగు పార్టీల్లోకి మారిపోగా ఆళ్ల నాని వంటి వారు సైలెంట్ అయిపోయి.. రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకొన్నారు. ఆయా విషయాలపై పార్టీ అధినేత జగన్ చింతించారో లేదో చెప్పడం కష్టమే. ఎందుకంటే.. పార్టీని కార్పొరేట్ స్థాయిలోనే ఆయన నడిపిస్తున్నారు. ఇక, నిన్న మొన్నటి వరకు పరిస్థితి ఎలా ఉన్నా.. ఇప్పుడు చేతులు కాలిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో హుటాహుటిన పార్టీ డెవలప్ మెంటుపై జగన్ దృష్టి పెట్టారు. తాజాగా నిర్వహించిన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో పార్టీని ఏవిధంగా అభివృద్ధి చేయదలచిందీ ఆయన చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయిలో ఏ పార్టీ కూడాలేని విధంగా తమ పార్టీ ఉండనుందని చెప్పుకొచ్చారు. క్షేత్రస్థాయిలో ఎంతో మందికి అవకాశం ఇచ్చామని.. ఇప్పుడు కూడా ఇస్తున్నట్టు తెలిపారు. కానీ, వాస్తవం చూస్తే.. పదవులు తీసుకున్నవారు.. మాత్రం మౌనంగా ఉన్నారు. పదవులు రానివారు.. దూర మయ్యారు. ఇదీ ఇప్పుడు వైసీపీ పరిస్థితి. ఇప్పటికీ క్షేత్రస్థాయిలో అనేక మంది నాయకులు సైలెంట్‌గానే ఉన్నారు. పార్టీ అధినేత పట్ల విధేయతను కూడా చూపించలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్టీ డెవలప్ మెంటు అంటే.. కేవలం నాలుగు మీటింగులు పెట్టి.. నాలుగు పదవులు పంచడం కాదనేది వాస్తవం. ఇది వర్కవుట్ అయ్యే పరిస్థితి కూడా కాదని అంటున్నారు. జగన్ తనను తాను మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేసమయంలో క్షేత్రస్థాయి కేడర్‌కు మరింత చేరువ కావాలి. నాయకులకు అందుబాటులో ఉండాలి. ఏ సమస్య వచ్చినా.. మధ్య వర్తుల ప్రమేయం లేకుండా.. కాచుకునేలా వ్యవహరించాలి. అప్పుడు కానీ పార్టీ అభివృద్ధి బాట పట్టే పరిస్థితి ఉండదు. అప్పుడు కానీ.. పార్టీ పుంజుకునే పరిస్థితి కూడా రాదు. నిజానికి ఇప్పుడు మీటింగుకు వచ్చిన వారిలో చాలా మంది మనసు ఒక చోట ఉంటే.. మనుషులు మరో చోట ఉండడం గమనార్హం. కాబట్టి .. అసలు మార్పు ప్యాలెస్‌లోనే జరగాలన్నది వాస్తవం.

# సమిష్టి కృషితో ఉత్సవాలు విజయవంతం చేద్దాం...

■ అక్టోబర్ 3 రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల మధ్య సమన్వయమే కీలకం ■ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ■ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సామాన్య భక్తుల సంతృప్తికర దర్శనం కోసం రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయశాఖ సమగ్రమైన ఏర్పాట్లు చేసిందని శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం సన్నిధిలో దేవీ నవరాత్రుల ఉత్సవాలను గురువారం సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియా పాయింట్ లో మాట్లాడుతూ తాను ఇప్పుడే దేవాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలలో ప్రత్యక్షంగా పర్యటించానన్నారు. భక్తుల దర్శనం కోసం ఏర్పాటుచేసిన క్యూ లైన్లు, సురక్షిత మంచినీటి పంపిణీ కేంద్రాలు, పారిశుధ్య ఏర్పాట్లు వంటి అంశాలలో చాలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అమ్మవారి దర్శనం కోసం వస్తున్న భక్తులు తొక్కిసలాటకు గురికాకుండా అప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతలు నిర్వహిస్తే ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ప్రధానంగా గత ఏడాది తలెత్తిన సమస్యలను గుర్తించి ఆయా సమస్యలు పునరావృతం కాకుండా దేవాదాయ శాఖ అధికారులు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. తొమ్మిది రోజులు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలలో లక్షల సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందని మంత్రి వివరించారు. దర్శనం కోసం ఏర్పాటుచేసిన ఐదు క్యూలైన్లలో రెండు క్యూ లైన్లు సామాన్య భక్తుల ఉచిత దర్శనం కోసం, వంద రూపాయల టికెట్ల ద్వారా దర్శించినందుకు టికెట్ల ద్వారా దర్శించుకునేందుకు ఒక వరుస, 300 రూపాయల టికెట్లతో దర్శించుకునే వారికోసం ఒక వరుస, మూడవది 500 రూపాయల క్యూ లైన్లుగా ఏర్పాటు చేశామన్నారు. దర్శనార్థం వచ్చే భక్తులు కొండ కింద ఉన్న అన్నదాన భవనంలో అన్న ప్రసాదాలు స్వీకరించాలన్నారు. రాష్ట్రం సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున మూలా నక్షత్రం రోజు 9వ తేదీ మధ్యాహ్నం రెండు మూడు గంటల మధ్య సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి అన్నారు. ఉత్సవాలకు రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ వారిని కూడా కుటుంబ సమేతంగా దర్శించుకోవాల్సిందిగా తాము స్వయంగా వెళ్లి ఆహ్వానించినట్లు మంత్రి అన్నారు. ఈరోజు నుంచి ఉత్సవాలు ముగిసేంతవరకు తొమ్మిది రోజులు దుర్గా ఘాట్ వద్ద కృష్ణమ్మ కు నవ హారతులు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ముంబాయికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సౌరబ్ గౌర్ వజ్ర కిరీటాన్ని బహుకరించారు. కడప జిల్లాకు చెందిన సీఎం రమేష్ అనే భక్తుడు అమ్మవారి అలంకార నిమిత్తం వజ్రాభరణం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన హైమావతి సూర్య కుమారి ఆంజనేయ స్వామి విగ్రహానికి వజ్రాల నత్తు, బొట్టు బహుకరించారు. భక్తులు బహుకరించిన వజ్రాభరణాలను ఈరోజు అమ్మవారికి అలంకరించనున్నట్లు తెలియజేశారు. సమాచార, గృహ నిర్మాణ శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి దేవాదాయ శాఖ మంత్రితో కలిసి శ్రీ దుర్గా భవాని నామ సంకీర్తనలు ఆడియో క్యాసెట్లు ఆవిష్కరించారు. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నవరాత్రి ఉత్సవాల తొమ్మిది రోజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు సూక్ష్మస్థాయిలో పరిశీలించి గుర్తించిన సమస్యల ఆధారంగా ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు సురక్షితంగా, సులభతరమైన దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామరావు మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు నిరంతరం ప్రతి ఒక్క భక్తుడు సంతృప్తికరమైన దర్శనం చేసుకునేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నారని వివరించారు.

# వైభవంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

## దుర్గమ్మ సేవలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు విజయవాడ ఇంద్రకీలాద్రి పై గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీరాం సత్యనారాయణ, ఆలయ ఈవో, కె ఎస్ రామారావు సుజనాకు స్వాగతం పలికారు. వేద పండితులు, ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి చిత్రపటాన్ని బహుకరించారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే సుజనా చౌదరి మీడియాతో మాట్లాడుతూ దసరా మొదటి రోజున దుర్గమ్మను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా జరుగుతున్న దసరా ఉత్సవాలు ఎంతో ప్రత్యేకమైనవన్నారు. వీవీఐపీల కోసం ప్రత్యేకమైన సమయాన్ని కేటాయిస్తూ సామాన్యులందరికీ త్వరితగతిన దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. గతం కంటే భిన్నంగా ఈ ఏడాది ఉత్సవాలను అధికారుల అందరి సమన్వయంతో వైభవంగా నిర్వహిస్తామన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు సాయంత్రం 4 నుంచి 5 వరకు ప్రత్యేక సమయం కేటాయించామన్నారు. వ్యక్తిగత వాహనాలను కొండపై అనుమతించకుండా దేవస్థానం వాహనాల్లోనే భక్తులను అనుమతిస్తున్నామన్నారు. మూలా నక్షత్రం రోజున కనకదుర్గ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలతో, కూటమినేతల సహకారంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు



**కలువాయి అక్టోబర్ 03 (వార్తాప్రభ)** దాదాపు 512 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రారంభమైన దసరా ఉత్సవాలు మహర్నాలు చదవడంతో ప్రారంభమయ్యాయి. కలవాయి మండలం కుల్లూరు గ్రామంలోని వెంకయ్య బడిలో బుధవారం రాత్రి మహర్నాల వేదమంత్రాల వచనాలు చదవడంతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు దేదీప్యమానంగా జరుగునున్నాయి. వెంకయ్య బడి నలంగవారుబడి రెండు రామాలయాల్లో మహోత్సవాలు జరుగుతాయి. శుక్రవారం నాడు ఆంజనేయ వాహనంపై రాముడు ఊరేగుతాడని నిర్వాహకులు తోట గిరిధర్ నల్లగండ్ల నరేంద్రబాబు తెలిపారు.



# గ్రామసభలో నీటీ సమస్యపై చర్చ



**కలువాయి అక్టోబర్ 03 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని సచివాలయం వద్ద గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఉన్నాయా అనేదానిపై చర్చ నిర్వహించారు. అలాగే గ్రామం నందు జరిగే మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల గురించి వివరించారు. ఇంకా గ్రామంలో ఏమేమి సమస్యలు ఉన్నాయో వార్డు సభ్యులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఖాజా అల్లంపాటి కృష్ణారెడ్డి బిజెపి నాయకులు దందు పెంచలయ్య సచివాలయ సిబ్బంది మరియు ఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీ విజయదుర్గా దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని భీమనవారిపేట కొండపై వున్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో గురువారం దసరా శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భముగా ఉదయం 7:00 గంటలకు గణపతి పూజ 8:00 గంటలకు పుణ్యాహవాచనం పంచగవ్యప్రాసన 11:00గంటలకు కలశ స్థాపన అనంతరం మహిళలచే సామూహికముగా కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. తొలిరోజు అమ్మవారి అలంకారము శ్రీ విజయ దుర్గ దేవిగా అమ్మవారిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకొని వేలాదిమంది భక్తులు అమ్మవారి అనుగ్రహకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహకు పాత్రులయ్యారు ఆలయ అర్చకులు చింతలపాటి సుబ్రహ్మణ్యం, చింతలపాటి పవన్ కుమార్ లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో వైభవంగా ప్రారంభమమైన దసరా ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో గురువారం దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా లాంఛనంగా ప్రారంభమైయ్యాయి. పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ఏడాది దసరా ఉత్సవాలను ప్రారంభించారు. వేడుకలు ప్రారంభ తొలిరోజు దసరా శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా శ్రీ దేవి కరుమారి అమ్మ వారు శ్రీ శైలపుత్రి దేవి రూపం లోభక్తులకు దర్శనమిచ్చారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఓం శక్తి మహాశక్తి నినాదాలతో అమ్మవారి శక్తి పీఠం మార్మోగింది. తొలిరోజు శక్తి పీఠం ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణలు చేశారు. వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# దుర్గగుడి ఉత్సవ కమిటీ సభ్యులుగా అవ్వారు బుల్లబ్బాయి నియామకం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3: (వార్తా ప్రభ ప్రతినిధి)** దుర్గగుడి దసరా ఉత్సవాల కమిటీ సభ్యులుగా బిజెపి సీనియర్ నాయకులు అవ్వారు బుల్లబ్బాయి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుల్లబ్బాయి మాట్లాడుతూ తనకు దసరా ఉత్సవాల్లో దుర్గమ్మ వారి సేవ చేసుకునేందుకు, భక్తులకు సేవ చేసేందుకు అవకాశం కల్పించిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై సుజనా చౌదరి, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. దుర్గగుడి ఉత్సవాల్లో భక్తులకు తన శాయశక్తులా సేవ చేస్తానని ఆయన తెలిపారు. బిజెపి ఎన్టీఆర్ జిల్లా కోశాధికారిగా బుల్లబ్బాయి ప్రస్తుతం పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# వాస్తవాలు

వాస్తవాలు Truths

గొంతు తడుపును జలాలు
కడుపు నింపును పొలాలు
హస్తభూషణం కవులకు
నిగ్గుతేల్చే కలాలు
చెట్టు పంచును ఫలాలు
దేవుడిచ్చును వరాలు
సుగుణాలే లేకుంటే
నిష్ప్రయోజనం కులాలు
మంచి చెప్పును మతాలు
మనిషి సృష్టి విబేధాలు
స్వార్థం కోసం మనుషులు
ఆడుతారు నాటకాలు
పంచభూతాలకు లేవు
లేశమైనా తేడాలు
ఏవి కూడా వెంట రావు
నేర్చుకొమ్ము పాఠాలు

**-గద్వాల సోమన్న**

9966414580

# శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారమ్మ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో వైభవంగా దసరా వేడుకలు ఘనంగా ప్రారంభం

## తొలిరోజు పూజల్లో పాల్గొన్న నగర మేయర్, మాజీ మంత్రి

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ చిట్టినగర్ కుండల మార్కెట్ వద్ద గల శ్రీశ్రీశ్రీ గంగా-దుర్గా-మారమ్మ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో దసరా మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఉపాసకురాలు తమ్మిన రవీనా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా ప్రారంభ పూజల్లో విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. వారి చేతులు మీడియా పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



# చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవాలు ప్రారంభం



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 3 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,మాజీ మంత్రి వేలంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. దేవస్థానం పాలకమండలి సభ్యులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి ), గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా రోజుల్లో పలువురు ప్రముఖులు అమ్మవారి దర్శనానికి విచ్చేయనున్నట్లు చెప్పారు. కాగా అమ్మవారి కలశ స్థాపన కార్యక్రమం లో దేవస్థానం కమిటీ సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా)- సత్యవతి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్

# చిత్తలూరులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**చేజర్ల అక్టోబర్ 03 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరు ఆదురుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ మాట్లాడుతూ రైతులు పంటలపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు వ్యవసాయంను లాభసాటిగా మార్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆ విధంగానే మండలంలోని అన్ని గ్రామాలలోని రైతులకు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం ద్వారా వ్యవసాయంలో ఉన్న మెలకువలను రైతులకు అవగాహన కల్పించి లాభసాటి వ్యవసాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా పొలం పిలుస్తుంది పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# డ్రోన్ల సహాయంతో పారి శుద్ధ నిర్వహణ పర్యవేక్షణ

**అమ్మవారి భక్తులకు ఏర్పాటులలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు**




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తూ పారిశుధ్య నిర్వహణ పక్కగా జరగాలని, దసరా మహోత్సవాలకి వచ్చిన అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారుల ఆదేశించారు. గురువారం ఉదయం సీతమ్మ వారి పాదాలు, వినాయకుడి గుడి, రథం సెంటర్, అమ్మవారి గుడి పైకి కమిషనర్ ధ్యానచంద్ర వెళ్లి క్షేత్రస్థాయిలో దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. గురువారం నుండి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు అధికం మొత్తంలో ఉంటారు కాబట్టి, అధికారులకు దిశ నిర్దేశాలిస్తూ అధికారులందరూ వారికి కేటాయించిన ప్రదేశాలలో నిరంతర పర్యవేక్షణలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ విధిగా నిబంధనలు పాటించేలా చూడాలని అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తూ ఎక్కడైతే వ్యర్థాలు ఎక్కువ ఉన్నాయో వాటిని డ్రోన్ తో కనిపెట్టి ఎప్పటికప్పుడు అధికారులను తెలియజేస్తే అధికారులు సత్వరమే సిబ్బంది చేత అవి త్వరితగతిన శుభ్రపరిచేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజయవాడ నగర పాలక సంస్థ ఏర్పాటుచేసిన ఉచిత తాత్కాలిక మరుగుదొడ్లు, క్లాక్ రూమ్స్, చెప్పుల స్టాండు, త్రాగునీరు ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది లోటు లేకుండా, స్టాక్ ఉండేటట్టు చూసుకోవాలని, భవాని ఘాట్ పున్నమి ఘాటు స్నానాల ఘాటు దగ్గర పారిశుధ్య నిర్వహణలో లోపం ఎటువంటి లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# పొలం పిలుస్తోందిలో రైతులకు అవగాహన




**కలువాయి అక్టోబర్ 03 (వార్తాప్రభ)** మండలకేంద్రంలోని సచివాలయం వద్ద మరియు తెలుగురాయిపురంలోని సచివాలయం వద్ద కలువాయి మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రతాప్ అధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు విత్తనాల పట్ల మరియు ఎరువుల వాడకం పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కలువాయి మండల టిడిపి నాయకులు చల్లా రఘురామిరెడ్డి గోనుగుంట వెంకటేశ్వర్లు రైతులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్ మరియు జిల్లా కలెక్టర్ లు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో అంగరంగ వైభవముగా ప్రారంభమైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో బాగంగా మొదటి రోజు పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ పర్యవేక్షించడం జరిగింది. ఈ క్రమంలో నగర పోలీస్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుండి అన్ని సెక్టార్ లలోని అధికారులను మరియు సిబ్బందిని సి.సి.కెమెరాల ద్వారా మానిటర్ చేస్తూ ప్రతి సెక్టార్ లో విధులు నిర్వహించు అధికారులకు మరియు సిబ్బందికి ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ వేడుకలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అందరికి అమ్మవారి దర్శనం అయ్యేవిధంగా మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కామాండ్ కంట్రోల్ రూం వద్ద బందోబస్త్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాలను ఆకస్మిక తనిఖీ చేసి అధికారులను సిబ్బందిని భోజనాలు సమయానికి అందుతున్నాయా, క్వాలిటీగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దానికి బందోబస్త్ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు, జిల్లా కలెక్టర్ శ్రీమతి సృజన , ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# థాంక్యూ సీఎం సార్........ కొల్లు రవీంద్ర!!!

## రాబోయే రోజుల్లో మచిలీపట్నంకు మహర్దశ!!!



**మచిలీపట్నం అక్టోబర్ 3 , (వార్త ప్రభ ప్రతినిధి):**మచిలీపట్నం నిన్న స్వచ్ఛత హీ సేవ సందర్భం గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచిలీపట్నం పర్యటన విజయవంతమై నందుకు గనుల, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార అనంతరం మొట్ట మొదటిసారిగా మచిలీపట్నం పర్యటనలో ప్రజలకు వరాల జల్లు తో రాబోయే రోజుల్లో నగరంకు మహర్దశ పట్టనుంది అని అన్నారు. స్వయం గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెత్త పై పన్ను రద్దు చేస్తానని హామీ ఇవ్వడం చాలా ఆనందం గా ఉందన్నారు. మచిలీపట్నం ను పట్టి పీడిస్తున్న డ్రెయినేజీ సమస్య కు కాలం చెల్లిందని నూతన డ్రెయినేజీ నిర్మాణం తో శాశ్వత పరిష్కారం చూపించారని,అవసరమైతే మురుగు నీరు ను ఎత్తి పోసే వ్యవస్థను తీసుకువచ్చి బందరు ప్రజల డ్రైనేజీ కష్టాలను తొలగిస్తామని ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు. చల్లపల్లి రోడ్డు లో ఉన్న 1 లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను రీసైక్లింగ్ చేసి కరెంటు ను తయారుచేయడం లేక వర్మికంపోస్టు సేంద్రియ ఎరువు గా మర్చి వ్యవసాయం కు ఉపయోగిస్తామని దానికి కావలసిన ఆదేశాలు సీఎం జారిచేసారని అన్నారు. మచిలీపట్నం నగరం శివారు ప్రాంతాల్లో ఆరు ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆ ప్రాంతంను చెత్త డంపింగ్ కు ఉపయోగిస్తామని అన్నారు. మచిలీపట్నం నగరవాసుల చిరకాల వాంఛ అయినటువంటి పోర్టు నిర్మాణం గత ప్రభుత్వంలో పూర్తిగా అలసత్వం చేశారని నిన్న ముఖ్యమంత్రి పోర్ట్ ను పర్యటించారని అన్నారు. 2025 మార్చ్ నాటికి ముఖ్యమంత్రి పోర్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసి చూపిస్తారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి నేషనల్ కళాశాల కొంతమంది స్వార్థపరుల కబంధ హస్తాలలో చిక్కుకుందని, త్వరలో ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుందని అన్నారు. గత ప్రభుత్వంలో రోజు మార్చి రోజు మంచినీరు అందించే వారని చంద్రబాబు నాయుడు చరవతో 30 కోట్ల రూపాయలతో నగర ప్రజల మంచినీటి కష్టాలను తీర్చే విధంగా ప్రతిరోజు నగర ప్రజలకు నీరు అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్జీవన్ మిషన క్రింద అమృత స్కీం లో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేస్తామని అన్నారు. మచిలీపట్నం ప్రఖ్యాతి గాంచిన రోల్డ్ గోల్డ్ పరిశ్రమలకు ఎం ఎస్ ఎం ఈ పథకాల క్రింద ఇండస్ట్రియల్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచ నాని, బండారు సత్యనారాయణ, వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రుద్ర సహిత ద్విశత చండీయాగం ప్రారంభం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ నగరంలోని శ్రీ కన్యకా పరమేశ్వరీ విస్సంశెట్టి వేంకటరత్నం హిందూహైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ రుద్ర సహిత ద్విశత చండీయాగ మహోత్సవం గురువారం ప్రారంభమైంది. కేబీఎన్ కళాశాల ప్రాంగణంలోని శ్రీ దాసాంజనేయస్వామి వారి దేవస్థానం సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంగణంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ రుద్ర సహిత ద్విశత చండీయాగం చేపట్టారు. అందులో భాగంగా 200 చండీయాగాలకు శ్రీకారం చుట్టారు. తొలి రోజు బాలాత్రిపురసుందరీ దేవి అమ్మవారి అలంకారానికి సంబంధించిన మూలమంత్ర సంపుటితో చండీహోమం చేశారు. రుద్ర, సుదర్శన, లక్ష్మీగణపతి, గరుడ, మృత్యుంజయ, మన్యుసూక్త, నవగ్రహ హోమాలను అదే క్రమంలో కొనసాగించారు. సుమారు 108 మంది మహిళలు లలితాసహస్రనామాలతో కూడిన కుంకుమార్చనలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఉదయం కమిటీ అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు గొమ్మండ్రు శేషయ్య, గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్, కేబీఎన్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, తూనికుంట్ల శ్రీనివాసు, పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు , చిట్టా అమర్‌సుధీర్ తదితరులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో చండీయాగంలో పాల్గొన్నారు. అలాగే ఆంజనేయస్వామి వారి దేవస్థానంలోనూ స్వామి వారికి ప్రత్యేక వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని లోకశాంతిని కాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ యాగాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు.

# అత్యుత్సాహమా లేక అహంకారమా!!!



**మచిలీపట్నం అక్టోబర్ 3 , (వార్త ప్రభ ప్రతినిధి ):**మచిలీపట్నం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బందరు పర్యటన విజయమంతమైనందుకు గాను నిర్వహించిన విలేకరుల సమావేశంలో గనుల, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి నీ సైతం లెక్కచేయకుండా సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనిషిని అనో లేక బీసీ సామాజిక వర్గం కు చెందిన మంత్రే గా అని అహంకారంతో ప్రవర్తించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పై పలు విమర్శలు వెలుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో కీలక మంత్రి అయినటువంటి కొల్లు రవీంద్ర, నిన్న ముఖ్యమంత్రి పర్యటనలో చంద్రబాబు నాయుడు తో పాటు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి నిర్ణయాన్ని అగౌరపరుస్తూ కాలుపై కాలు వేసుకుని మంత్రిని సైతం లెక్కచేయకుండా ప్రవర్తించిన తీరుపై పలువురు తెలుగుదేశం బీసీ నాయకులు, కార్యకర్తలు విమర్శిస్తున్నారు. సాధారణంగా విలేకరుల సమావేశంలో కానీ పెద్దల సమావేశంలో కానీ ఇలా కాలుపై కాలు వేసుకునే సన్నివేశాలు కనిపించవు ఇలాంటి ఘటనలు సబబు కాదో తెలియదు గాని సాక్షాత్తు మంత్రి పక్కనే ఉన్న నాయకులు కాలు పై కాలు వేసుకునే సంఘటననూ ఎవరు హర్షించరు. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా చూసుకునే బాధ్యత పార్టీ ద్వితీయ,తృతీయ శ్రేణి నాయకులపై ఉన్నది. ఇప్పటికైనా ద్వితీయ శ్రేణి నాయకులు బీసీ మంత్రి కొల్లు రవీంద్ర ను గౌరవిస్తే సాక్షాత్తు ముఖ్యమంత్రినీ,ప్రధాన మంత్రిని గౌరవించినట్లే , కావున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో కీలకంగా ఉన్న కొల్లు రవీంద్రా ను గౌరవిస్తే ఆ నియోజకవర్గ ప్రజలను, రాష్ట్ర ప్రజలను, తెలుగువారినందర్నీ గౌరవించినట్లే అని వాపోతున్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం-మల్లాది విష్ణు



**విజయవాడ,అక్టోబర్ 3 , (వార్త ప్రభ ప్రతినిధి ):**రానున్న ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రజా ప్రతినిధులందరూ కష్టపడి పనిచేయాలని పార్టీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, ఏ.పి.ఎస్.ఎఫ్.ఎల్.మాజీ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం, నిరుద్యోగుల ఆకాంక్షల అమలు కోసం ఈ ఎన్నికలలో వైసీపీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడారు. ఉద్యోగులు, యువతను నిలువునా మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు తిరగబడితే ఫలితం ఎలా ఉంటుందో కూటమి నేతలకు ఈ ఎన్నికలతో తెలిసి వస్తుందని అభిప్రాయపడ్డారు. కనుక పట్టభద్రుల ఓట్లు ఏఒక్కటీ మిగిలిపోకుండా.. షెడ్యుల్‌లోగా నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6 లోపు నియోజకవర్గవ్యాప్తంగా క్యాంపులు నిర్వహించాలని.. ప్రతీ డివిజన్ లోనూ కనీసం 300 మంది పట్టభద్రులను గుర్తించి ఓట్లు నమోదు చేయించాలన్నారు. ప్రతిఒక్కరూ ప్రజాక్షేత్రంలో కష్టపడి పనిచేసి.. పార్టీని తిరుగులేని మెజార్టీతో గెలుపునందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో 33 వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి, నాయకులు యరగొర్ల శ్రీరాములు, అలంపూర్ విజయ్, కుక్కల రమేష్, కొండా మహేశ్వర్ రెడ్డి, ఒగ్గు గవాస్కర్, శనగశెట్టి హరిబాబు, ఇతర ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యుడిగా న్యాయవాది రాజు నియామకం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బెజవాడ బార్ అసోసియేషన్ (బీబీఏ) మానవ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడిగా భవానీపురం, హెచ్.బీ కాలనీ కి చెందిన న్యాయవాది వి.ఎన్. రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అడ్వకేట్ రాజు మాట్లాడుతూ గత సంవత్సరం బీబీఏ హ్యూమన్ రైట్స్ కమిటీలో కో కన్వీనర్ గా పని చేసినట్లు, రెండవ సారి తనకు ఈ అవకాశం రావడం ఆనందదాయకమని అన్నారు. ఎక్కడైనా సరే మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగే లా తన వంతు కృషి చేస్తానని గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. తన మీద నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన బీబీఏ ప్రెసిడెంట్ కొత్త చంద్రమౌళి, జనరల్ సెక్రటరీ అరిగల శివరామ ప్రసాద్, కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# వర్షాకాలం తురువాత ఇసుక సరఫరా కోసం ప్రత్యేక కార్యాచరణ

**■ అబ్కారీ, గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ■ అక్టోబరు 15 నుండి 70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వినియోగంలోకి 108 రీచ్ లు ■ అతి త్వరలో రాష్ట్ర పర్యావరణ మదింపు కమిటీ నియామయం ■ త్వరితగతిన జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ కేసుల పరిష్కారం కోసం ప్రయత్నం**



**అమరావతి అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షాకాలం తర్వాత ఇసుక సరఫరా కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, అబ్కారీ, గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఇసుక లభ్యతను పెంచడానికి 2024 అక్టోబరు ఒకటిన జారీ చేసిన జి.ఓ. 59 ప్రకారం పట్టా భూముల నుండి ఇసుక తవ్వకాలకు కూడా అనుమతి ఉందన్నారు. 2024 అక్టోబర్ 15నుండి స్టాక్‌యార్డులు, డి-సిల్టేషన్ పాయింట్లు, రీచ్‌ల ద్వారా ఇసుక డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 108 రీచ్‌లు మాన్యువల్ పద్ధతులను ఉపయోగించి పనిచేయించటం వల్ల, అక్టోబర్ 15 నుండి అన్ని జిల్లాలలో సరఫరా గణనీయంగా పెరుగుతుందన్నారు. ఫిబ్రవరి 2023లో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక రీచ్‌లకు సంబంధించి పర్యావరణ అనుమతులను రద్దు చేసి, సెమీ మెకనైజ్డ్ మైనింగ్ కోసం పబ్లిక్ హియరింగ్‌లను తప్పనిసరి చేసిందన్నారు. 2024 జూన్ కి ముందు ఇవి ఎలాంటి విచారణకు నోచుకోలేదని, ఫలితంగా ఎటువంటి పురోగతి లేకుండా పోయిందన్నారు. ఈ రీచ్‌లను వినియోగంలోకి తీసుకువచ్చేలా కార్యాచరణ కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించగా, 2024 జూన్ తరువాత 18 పబ్లిక్ హియరింగ్‌లను పూర్తి అయ్యాయని, మరో 32 పురోగతిలో ఉన్నాయని మీనా వివరించారు. రాష్ట్ర పర్యావరణ మదింపు కమిటీ నిర్మాణాన్ని పూర్తి చేసి, మరియు అదనపు రీచ్‌లను అమలులోకి తీసుకురావటానికి పర్యావరణ శాఖతో కలిసి పని చేయనున్నామన్నారు.

**వర్షాకాలంలో ఇసుక తవ్వకాలపై పరిమితి:**వర్షాకాలంలో ఇసుక మైనింగ్ కార్యకలాపాల పరిమితి కారణంగా, జూలై నుండి ఇసుక సరఫరాకు ఇప్పటికే ఉన్న నిల్వలు మాత్రమే ఆధారం అయ్యాయని ముఖేష్ కుమార్ మీనా వివరించారు. వర్షాకాలం ముగిసే వరకు నదీగర్భాల్లో రీచ్‌లు పనిచేయకపోవడం వల్ల స్టాక్‌యార్డుల సంఖ్య జూలైలో 86 నుండి 14కి తగ్గినా, 58 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 20 డి-సిల్టేషన్ పాయింట్‌లు అవసరమైన అనుమతులు మంజూరు చేయటంతో ఆగస్టు 15 నుండి జలవనరుల శాఖ ఆధ్వర్యంలో అవి పని చేస్తున్నాయని మీనా పేర్కొన్నారు.

**ఇసుక కోసం ఆన్‌లైన్ పోర్టల్** 2024 సెప్టెంబర్ 19న ముఖ్యమంత్రి ‘AP సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్”ని ప్రారంభించగా, ఇది ఇసుక బుకింగ్, డెలివరీ కోసం డిజిటల్ పరిష్కారాన్ని అందించే మొట్టమొదటి పోర్టల్ గా ఉందని మీనా తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్‌ను సులభతరం చేస్తూ, డెలివరీ స్లాట్‌లను నిర్దేశిస్తూ, ఇ-పర్మిట్‌లను జారీ చేస్తుందన్నారు. వినియోగదారుల సౌలభ్యం కోసం వివిధ స్లాట్‌లుగా విభజించబడిన సరఫరా సామర్థ్యం మేరకు బుకింగ్‌లు వారానికోసారి విడుదల చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పత్రికా ప్రకటన ద్వారా ఇసుక బుకింగ్‌లను ప్రారంభించే నిర్దిష్ట సమయాన్ని ప్రకటిస్తుందని, ఇది వినియోగదారులందరికీ మంచి సమాచారం అందిస్తుందని, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవడానికి సమాన అవకాశాలు కల్పిస్తుందని అన్నారు.

**రవాణా సౌకర్యం** ఉచిత ఇసుక విధానంలో వినియోగదారుల నుంచి రవాణా దారులు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రభుత్వం గమనించిన నేపథ్యంలో దీనిని పరిష్కరించడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఏకీకృత రవాణా ధరలను తెలియజేస్తూ ప్రభుత్వం 14 సెప్టెంబర్ 2024న జిఓ 52ని జారీ చేసిందని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వం సులభతరమైన రవాణాతో పాటు సొంత రవాణాకు సైతం అవకాశం కల్పించామని, రవాణాదారుల కోసం రిజిస్ట్రేషన్, ఆర్డర్ కేటాయింపు ప్రక్రియను కూడా ప్రభుత్వం సులభతరం చేసిందన్నారు. 80 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాలకు రేట్లు మరింత సహేతుకంగా ఉండేలా సమీక్షించబడ్డాయన్నారు. వినియోగదారులకు సహాయం చేస్తూ, సాఫీగా కార్యకలాపాల కోసం రవాణాదారులతో సమన్వయం చేయడానికి జిల్లా స్థాయి కేంద్రాలు స్థాపించబడ్డాయన్నారు.

**అక్రమ మైనింగ్, రవాణా నియంత్రణ:**ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలను నిరోధించటానికి జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ లను బలోపేతం చేశామని, ప్రజలకు తక్కువ ధరలతో ఇసుకను అందుబాటు ధరలకు పొందేలా అన్ని వ్యవస్థలను పటిష్టం చేస్తున్నామని మీనా స్పష్టం చేసారు. ఇసుక రవాణా చేసే అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ తప్పనిసరి చేయగా, కేటాయించిన మార్గం నుండి వైదొలగిన వాహనంను బ్లాక్ లిస్ట్ చేసేలా ఏర్పాట్లు చేసామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అన్ని ఆర్డర్‌లు ధృవీకరించబడుతున్నాయని, ఇసుకను నిల్వ ఉంచడం లేదా తిరిగి విక్రయించడం వంటి వాటికి పాల్పడిన రవాణాదారులు జరిమానాలను ఎదుర్కొంటారన్నారు.

**ఉచిత ఇసుక సరఫరా** గత ప్రభుత్వ హయాంలో ఇసుక కార్యకలాపాలను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించగా, పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా ఈ కార్యకలాపాలు జరిగాయి. సుప్రీం కోర్ట్ , నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ దీనిని తీవ్రంగా పరిగణించి, అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని, ప్రతినెలా తీసుకున్న చర్యల నివేదికలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ 2024లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, జూలై 8న ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని ప్రవేశపెట్టారు. పర్యావరణ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఇసుక సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా చూడటం ఈ కార్యక్రమం లక్ష్యం.



# లోకేష్ కనగరాజ్ మేకింగ్ స్టైల్ చాలా ఇష్టం: పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవల తన దీర్ఘకాల ప్రాజెక్ట్ హరి హర వీర మల్లు పెండింగ్ చిత్రీకరణను పునఃప్రారంభించారు. ప్రధానమైన షూట్ కి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా, జ్యోతి కృష్ణ బ్యాలెన్స్ పోర్షన్స్‌ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ చిత్రం 2025 మార్చి 28న విడుదల కానుంది. తాజాగా మీడియాతో మాట్లాడిన పవన్ కళ్యాణ్ తనకు తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ సినిమా మేకింగ్‌పై ఉన్న ఆసక్తిని వెల్లడించారు. పవన్ మాట్లాడుతూ.. లోకేశ్ కనగరాజ్ మేకింగ్ శైలి నాకు చాలా ఇష్టం. నేను అతడి సినిమా లియో చూశాను అని వ్యాఖ్యానించారు. ఈ ప్రకటన ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. లోకేష్ ఇప్పుడు దక్షిణ భారతదేశంలో అత్యంత డిమాండ్ ఉన్న దర్శకుడు. కమల్ హాసన్, రజనీకాంత్ స్టార్లను డైరెక్ట్ చేసాడు. పవన్ కళ్యాణ్ ప్రతిభావంతుడైన దర్శకుడి గురించి, అతడి చిత్రాల గురించి మాట్లాడటం ఆకర్షిస్తోంది. ఇక ఇదే ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ తాను నటుడు యోగి బాబు నటనను ఆరాధిస్తానని, సోషల్ డ్రామాల్లో అతడు అద్భుతంగా నటిస్తాడని ప్రశంసించారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఓ వైపు రాజకీయాల్లో బిజీగా ఉన్నా కానీ, పవన్ తన సినిమా కమిట్‌మెంట్లను పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ మరియు ఉస్తాద్ భగత్ సింగ్ విడుదల కావాల్సి ఉంది. హరి హర వీర మల్లు కోసం లో తన పోర్షన్స్ పూర్తి చేసిన తర్వాత, పవన్ సుజీత్ దర్శకత్వంలో ఓజి సినిమాని ప్రారంభించనున్నాడు. ఓజీ మెజారిటీ షూట్ పూర్తయింది.

# ప్రభాస్ బర్త్ డే..గుడ్ న్యూస్ ఏమిటంటే..



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ 45వ పుట్టినరోజు ఈ నెల 23వ తేదీన జరగబోతోంది. ప్రతీ సంవత్సరం లాగే ఈ సారి కూడా ప్రభాస్ పుట్టినరోజున భారీగా ట్రీట్స్ అందబోతున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఉన్న పలు ప్రాజెక్ట్స్ నుండి ఎలాంటి అప్డేట్స్ వస్తాయనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఇప్పటికే ప్రభాస్ పాత సినిమాలు 4K లో చక్రం, ఈశ్వర్, డార్లింగ్, మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాలు రీ రిలీజ్ అవుతున్నాయి. ఇక ప్రభాస్ లైనప్ లో జనాల ఫోకస్ స్పిరిట్ పైనే ఉంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పిరిట్ సినిమా నుండి ఒక స్పెషల్ ఆడియో గ్లింప్స్‌ను అక్టోబర్ 23వ తేదీన విడుదల చేయనున్నారని టాక్ వస్తోంది. ఈ మూవీ భారీ అంచనాలతో పాన్ ఇండియా లెవెల్‌లో రూపొందుతుంది. ప్రభాస్ కెరీర్‌లో మొదటిసారి ఒక పోలీస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అఫీషియల్ అప్డేట్ అక్టోబర్ 20 వ తేదీకి ముందు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న మరో అప్డేట్ ఫౌజీ ప్రాజెక్ట్‌కు సంబంధించినది. ఈ సినిమా ఫస్ట్ లుక్ అదే రోజు వచ్చే అవకాశం ఉందట. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ వార్ డ్రామా పై మంచి హైప్ ఉంది. ఫస్ట్ లుక్‌ను అక్టోబర్ 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. ప్రభాస్ ఈ సినిమాలో పవర్‌ఫుల్ ఇండియన్ బ్రిటిష్ మిలిటరీ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక అభిమానులను మరింత ఉత్సాహపరచబోయే అంశం రాజాసాబ్ సినిమాకు సంబంధించిన అప్‌డేట్. ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ లేదా టీజర్ విడుదలపై అభిమానుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొని ఉంది. ఈ సినిమా హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతుండటంతో ప్రతీ అప్డేట్ పట్ల ప్రేక్షకుల్లో ఉత్సాహం పెరుగుతోంది. రాజాసాబ్ టీజర్ లేదా సాంగ్ కూడా అక్టోబర్ 23 న విడుదల కానున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ మూడు ప్రాజెక్ట్‌ల నుండి అప్డేట్స్ రావడం కచ్చితంగా ఆయన అభిమానులకు పండగే. స్పిరిట్, ఫౌజీ, రాజాసాబ్ లాంటి డిఫరెంట్ భారీ ప్రాజెక్ట్స్ పై మొత్తంగా వెయ్యి కోట్లకు పైగా పెట్టుబడులు పెడుతున్నారు.

# గాంధీ సిరీస్ కి రంగంలోకి రెహమాన్!



జాతిపిత మహాత్మ గాంధీ జీవితం ఆధారంగా ఇప్పటివరకూ ఎన్నో సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. వాటిలో కొన్ని సక్సెస్ అయి మరికొన్ని ఫెయిలయ్యాయి. ఏ కథకైనా ఏమోషన్ అన్నది కీలకం. దాన్ని పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేసిన వారంతా మంచి సక్సస్ అయ్యారు. ఫెయిలైన దర్శకులంతా కూడా ఎమోషన్ క్యారీ చేయడంలో విఫలమవ్వడంతోనే వైఫల్యం తప్పలేదన్నది క్రిటిక్స్ అభిప్రాయం. ఈ నేపథ్యంలో తాజాగా గాంధీ పై కొత్తగా మరో సిరీస్ కి రంగం సిద్దమవుతోంది. హన్సల్ మెహతా దర్శకత్వం వహిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ దీన్ని నేడు గాంధీ జయంతి సందర్భంగా వెల్లడిం చింది. ఈ సిరీస్ కి మ్యూజిక్ లెజెండ్ ఏ. ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా రెహమాన్ స్పందించారు. ఈసిరీస్ లో గాంధీ జవితం, దేశం కోసం ఆయన చేసిన పోరాటం గురించి తెలుస్తుంది. హన్సల్ మెహతా దీనికి దర్శకత్వం వహిస్తున్న సిరీస్ కి సంగీతం అందించడం గౌరవంగా ఉందన్నారు. ఇది తరతరాలకు స్పూర్తినిచ్చే కథ. గాంధీ జీవితంలోనే భావోద్వేగం, ఆధ్యాత్మికతను తెరపైకి తీసుకు రావడమే మా లక్ష్యం అని చిత్రబృందం తెలిపింది. ఇక రెహమాన్ సంగీతం ఈసిరీస్ కి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఆయన సంగీతం అంటే నేచర్ నుంచి పుడుతుంది.

# ఘనంగా శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవములు

## మొదటి రోజు బాలా త్రిపురసుందరి గా దర్శనం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3 (వార్తాప్రభ)** : సూరారం కాలనీ మార్కెట్ రోడ్డు లోని శ్రీ విజయ దుర్గా దేవస్థానంలో శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవములు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు అమ్మవారిని బాలాత్రిపుర సుందరి గా అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వస్తి శ్రీ క్రోధినామ సం.ఎ అశ్వీయుజ మాసం శు.పాడ్యమి గురువారం రోజు ఉ. 04:30గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభించి 05:00 గంటలకు అభిషేకము, 11:00 గం. దేవీ ఖడ్గమాలార్చన, మ.12:00 గంటలకు మహా నివేదన, మంగళ హారతి, సా. 06:00 గంటలకు సామూహిక కుంకుమార్చన, 07:00 గంటలకు పల్లకీ సేవ, రాత్రి 08:00 గంటలకు నిరాజన సేవ పంచ హారతులు సమర్పించి రాత్రి 08:30 గంటలకు పవళింపు సేవ అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు చక్రధారి శ్రీరామ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాబై మందికి భక్తులు భవాని మాలను ధరించారు. దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాముండేశ్వరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట స్వామి, సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, సత్యనారాయణ, దొరబాబు, బ్రహ్మం వాణిశ్రీ, బసవరాజు భాగ్యలక్ష్మి దంపతులు తదితరులు మొదటి రోజు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

# తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా "ఎమ్మెల్సీ" పట్నం మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ శాసమండలి చీఫ్ విప్ గా నియమితులైన సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ వజ్రాష్ యాదవ, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, అంబర్ పేట్ నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనస్ఫూర్తిగా పూజిస్తే అమ్మ అనుగ్రహం లభిస్తుంది - మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3 (వార్తాప్రభ)** : దేవి నవరాత్రుల పూజల్లో భాగంగా గురువారం అపురూప కాలనీ లో బాల త్రిపుర సుందరి దేవి గా పూజలు అందుకొంటున్న అమ్మ వారి పూజ లో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ...భక్తిశ్రద్దలతో అమ్మవారిని పూజిస్తే అమ్మ వారి అనుగ్రహం, కోరిన కోరికలు నెరవేరుతాయని, శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే. అంటే ఈ శక్తే కనుక లేకుంటే శివుడైనా ఏమి చెయ్యలేడని శివునియొక్క శక్తి రూపమే "దుర్గ" అని ఆదిశంకరాచార్యుల వారు వారి అమృతవాక్కులో చెప్పారని సురేష్ రెడ్డి అన్నారు.పూజ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ,కాలనీ అధ్యక్షులు తిప్పరెడ్డి, సెక్రటరీ రమణ, గణేష్, టెంపుల్ సెక్రటరీ కృష్ణ మూర్తి, ఆర్గనైసింగ్ సెక్రటరీ వీరబాబు, మల్లేష్ గౌడ్, విజయ్, నారాయణ రెడ్డి, జహంగీర్ మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

## పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరద బాధితులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రౌండ్ టేబుల్ ఇండియా వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. ఊర్మిళ నగర్ లోని హెచ్ ఓ ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ ఇండియా, ఎస్బిఐ కార్డ్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ శాసనసభ్యులు సుజనా హాజరై బాధితులకు నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ. తోటి వారికి సాయపడాలనె మంచి మనసుతో వరద బాధితుల సహాయార్థం 60 లక్షల వ్యయంతో సుమారు 3600 మందికి నిత్యవసర కిట్లను అందించిన స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమన్నారు. నేటి యువతరం సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలన్నారు. వరదల సమయంలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు సహాయ సహకారాలను అందించామన్నారు. వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి సాయం అందించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వరదలను అడ్డం పెట్టుకొని బురద రాజకీయాలు చేసే విపక్షాల విమర్శలు వారి విజ్ఞతకేనన్నారు. పశ్చిమ నియోజకవర్గం లో చివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఏఎస్ పేటలో దసరా ఉత్సవాలు ప్రారంభం

## మహాలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**అనుమసముద్రంపేట అక్టోబర్ 3 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్పేటలోని శ్రీ కృష్ణ మందిరంలో దసరా ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభించారు.తొలి రోజున గురువారం నాడు మహాలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు. ఉభయ దాతలు రాజా వీర ప్రతాప్ రాజా మురళీకృష్ణ లు అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా పూజారి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు అలాగే నాలుగో తేదీన సరస్వతి అలంకారము 5వ తేదీన గజలక్ష్మి అలంకారము ఆరవ తేదీన శ్రీ రాజరాజేశ్వరి అలంకారము ఏడవ తేదీన మోహిని అలంకారము 8వ తేదీన నటరాజాలంకారము 9వ తేదీన ధనలక్ష్మి అలంకారము 10వ తేదీన దుర్గా 11వ తేదీన మహిషాసుర మర్దిని అలంకారము 12వ తేదీన శ్రీ లక్ష్మీ అలంకారములో కన్యకా పరమేశ్వరి దర్శనం ఇవ్వనున్నట్లు ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ రాజా సత్యనారాయణ తెలిపారు అలాగే 12వ తేదీ మధ్యాహ్నం శమీ దర్శనం 13వ తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు శ్రీకృష్ణ మందిరంలో జరిగే ఈ దసరా ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ప్రజా సమస్యలు పక్క దారి పట్టిస్తున్న పాలకులు - గుగులోత్ బద్రు నాయక్




**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 3 , (వార్త ప్రభ ప్రతినిధి ):** కొత్తగూడెం పాలకులు ,ప్రజా సమస్యలు పక్క దారి పట్టిస్తున్నారని సేవాలాల్ రైతు సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు దసరా పండుగ వచ్చినప్పటికీ రైతులకు రైతుబంధు ఖరీఫ్ సీజన్ అయిపోవటానికి వచ్చిందని రబీ సీజన్ ప్రారంభం అవ్వటానికి పది రోజులు సమయం ఉన్న రైతు భరోసా రెండు సీజన్ల కలిపి ఎకరానికి 15 వేల రూపాయలు ఇవ్వాలని షరతులు లేకుండా 10 ఎకరాలు వరకు రైతు భరోసా ఇవ్వాలి డిమాండ్ చేశారుభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులు రెండు లక్షల 20వేల పైచిలుకు ఉన్నప్పటికీ కేవలం 57 వేల పైచిలుకు రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించింది అని అన్నారురుణమాఫీ రెండు లక్షల పైచిలుకు ఉన్న రైతులకు రెండు లక్షల రూపాయలు మినహాయించి పై ఉన్న డబ్బులను బ్యాంకులో జమ చేసినప్పటికీ రుణమాఫీ బ్యాంకులో జమ చేయలేదు ప్రభుత్వం అన్నారుగతం ప్రభుత్వంలో మాన్యువల్ అడంగల్ పహాని, నకులపై రుణాలు తీసుకున్న రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి కోరారుమ్యానువల్ పహానికలపై పామాయిల్ మొక్కలు ప్రభుత్వం ఇచ్చినప్పటికీ . డ్రిప్ మ్యానువల్ పహాని నక్కల పై 100% సబ్సిడీతో రైతులకు ఇవ్వాలి అన్నారు

# బతుకమ్మ ఆడిన శిల్పారామం మహిళా సిబ్బంది

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 3 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం






లో రెండవ రోజు సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్, మినిస్ట్రీ అఫ్ కల్చర్,గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు శిల్పారామం హైదరాబాద్ సంయుక్త నిర్వహణ లో శిల్పారామం మాదాపూర్ ఆవరణలో జంపయ్య మహబూబాబాద్ -ధింసా నృత్యం,ఆనంద్ కుమార్ ఖమ్మం - కొమ్ముకోయ నృత్యం,శ్రీధర్ ఆదిలాబాద్ - గుస్సాడీ నృత్యం,బోనాలు కోలాటం,గిరిజన జానపద నృత్యాలు ప్రదర్శించబయినాయి.శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో ఎస్ వి జి కళావర్షిణి సంధ్య రాణి ఆధ్వర్యం లో వారి శిష్య బృందం "నాట్య నవ దుర్గామృతం" భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది.శిల్పారామం మహిళా సిబ్బంది అందరు బతుకమ్మను పేర్చి సందర్శకులతో కుడి ఆడుకున్నారు.సారీస్ అఫ్ ఇండియా ఎక్సహిబిషన్ సందర్బంగా భారత దేశం లో ని వివిధ రాష్ట్రాలకి చెందిన చేనేత చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.

# ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా సునీత శర్మ బాధ్యతల స్వీకారం

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3 (వార్తా ప్రభ ప్రతినిధి):**– ఇబ్రహీంపట్నం నూతన ఎంపీడీవోగా సునీత శర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె



పెనమలూరు నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ జి.కొండూరు బదిలీ అయ్యారు. నూతన ఎంపీడీవో సునీత శర్మకు బదిలీపై వెళ్తున్న రామకృష్ణ నాయక్ బాధ్యతలు అప్పగించి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలుపగా రామకృష్ణ నాయక్ కు వీడ్కోలు పలికారు.

# బాలా త్రిపుర సుందరీ దేవిగా కామాక్షి అమ్మవారు దర్శనం

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3 (వార్తా ప్రభ ప్రతినిధి):**– కొండపల్లిలోని శ్రీ మద్విరాట్ విశ్వకర్మ దేవాలయం శ్రీ కామాక్షి అమ్మవారి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బాలా త్రిపురసుందరీ దేవి అలంకారంలో కామాక్షి అమ్మవారు దర్శనం ఇచ్చారు. అమ్మ వారికి పంచామృతములతో అభిషేకం మరియు కలశ స్థాపన విఘ్నేశ్వర పూజ, మండపారాధన నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజూ ఉచితంగా కుంకుమార్చన జరపనున్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ మద్దు రామలింగేశ్వరరావు, సుమ దంపతులు, కత్తురోజు రామకృష్ణ, సరస్వతి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.



